TOP 10




TV9 - Bomb squad defuse bomb from



Mahesh Vs Jr Ntr At Box Office




Young Leaders In TDP Prantiya



Mayalodu Songs - Chinuku Chinuku



Kalyan Ram Birthday Special



TDP check to minister D K Aruna -



Dil Raju Dookudu in Tollywood



YS Jagan Naa Varthalu Naa Istam



Padutha Theeyaga - Series 1, Episode



## ▪ డాలస్ లో NATS తెలుగు సంబరాల ప్రారంభం




అమెరికాలో తెలుగుజాతిని ఏకం చేసే ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ తెలుగు సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి..డాలస్ వేదికగా జరుగుతున్న ఈ సంబరాలకు తొలి రోజు అతిధుల పరిచయ కార్యక్రమం జరిగింది. ఆంధ్రప్రదేశ్ స్పీకర్ నాదెండ్ల మనోహర్, ప్రముఖ సినీ నటుడు బాలక్రిష్ణ, కీరవాణి, కాజల్ తొలిరోజు సంబరాల వేదికపై మెరిసారు. నాట్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు రణకుమార్ నాట్స్ టీంను సభకు పరిచయం చేశారు. నాట్స్ ను విజయపథంలో నడిపించేందుకు సేవాభావంతో ముందుకు వచ్చిన వాలంటీర్లు, సభ్యులను అభినందించారు. నాట్స్ సంబరాలకు విచ్చేసిన ఇతర తెలుగు సంఘాల ప్రతినిధులకు నాట్స్ కార్యనిర్వహణ అధ్యక్షుడు రవి మాదాల అభినందనలు తెలిపారు.




తెలుగువారందరి తోడ్పాటుతో నాట్స్ ను మరింత ముందుకు తీసుకెళతామని ఆయన అన్నారు. సంబరాల తొలి రోజున సుమ వ్యాఖ్యతగా వ్యవహారించారు.. మాటీవీ సూపర్ సింగల్ అంజనా సౌమ్య ,రాము, పాడుతా


Jr NTR's Wife Lakshmi Pranathi Vs

తీయగా లో తమ ప్రతిభ కనబరచిన గాయని నూతన,రోహిత్ మరియు రామాచారి తన శిష్య బృందం  పాడిన పాటలు అందరిని అలరించాయి. వేలాదిగా తరలివచ్చిన తెలుగువారు డాలస్ తెలుగు సంబరాల్లో పాల్గొనేందుకు తెలుగువారు భారీ ఎత్తున తరలివచ్చారు. స్వాగత ద్వారం వద్ద ఎన్టీఆర్ నిలువెత్తు కటౌట్, పూర్ణకుంభం సెట్టింగ్ లతో అలంకరించారు. అమెరికాలో పలు నగరాల నుంచి వేలాది మంది తెలుగుసంబరాలకు విచ్చేశారు.





డాలస్ ఉండే తెలుగువారంతా సంబరాల్లో పాల్గొనేందుకు పోటీ పడ్డారు. నాట్స్ నిర్వాహకులు మాదాల రవి, కాన్ఫరెన్స్ కన్వీనర్ శ్రీనివాస్ కోనేరు, కాన్ఫరెన్స్ కో కన్వీనర్ విజయ్ వెలమూరి, మధు కొర్రపాటిలు అతిధులకు ఘన స్వాగతం పలికారు.  డాలస్ లోని ఇర్వింగ్ కన్వన్షస్ సెంటర్ తో పాటు..చుట్టు పక్కల హోటల్స్ అన్ని తెలుగువారితో నిండిపోయాయి. కన్వెన్షస్ చుట్టూ ఎటు చూసిన తెలుగుదనం కనిపించేలా  నాట్స్ ఏర్పాట్లు చేసింది.





copyrights 2012 telugutalks.com all rights reserved